# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 20, ఏప్రిల్ 2025 పేజీలు - 8


## జీసస్ ఫర్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన గుత్తా




**నల్గొండ జిల్లా బ్యూరో**

గుడ్ ఫ్రైడే సందర్భంగా నల్గొండ పట్టణంలో జీసస్ ఫర్ రన్ కార్యక్రమాన్ని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " ప్రపంచ వ్యాప్తంగా శాంతిని ప్రభోదించిన మహాత్ముడు యేసు క్రీస్తు అని ఆయన తెలిపారు. యావత్ మానవాళికి శాంతి, సౌభాతృత్వం, దయగుణం, ప్రేమ తత్వాన్ని ఆచరించడం బోధించిన మహాత్ముడు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ ఛైర్మన్ అబ్బాగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దుబ్బా అశోక్ సుందర్, మందాడి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నేత కంచర్ల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నాం

### – ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి






మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడి కేంద్రాల్లో నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని దానిని లబ్దిదారులు వినియోగించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం పోషణపక్షం వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ హుజూర్‌నగర్, కోదాడ ప్రాజెక్టుల పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పలు పోషక పదార్ధాలను పరిశీలించారు. ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిడబ్ల్యూ నరసింహారావు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, పోషక విలువల గురించి వివరించారు. కార్యక్రమంలో కోదాడ, హుజూర్‌నగర్ సిడిపివోలు పారిజాత, వెంకటలక్ష్మిలు,సూపర్‌వైజర్స్, జిల్లా అధికారులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలులో

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**





యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి సన్న బియ్యం, త్రాగు నీటి సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని అన్నారు. వానాకాలం పంట ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్‌లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే యాసంగి సీజన్ లో అదనంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని, ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే రైతులు ప్రైవేట్ గా ధాన్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతున్నదని, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభాకు ఆహార భద్రత సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు మిగతా 2లో

# కోదాడలో వర్షాలు వస్తే వరదలు పారే వాగుల దుస్థితి అధ్వానం

- గత వర్షాకాలంలో వానలు వచ్చి వరదలతో ప్రాణ నష్టం, భారీగా ఆస్తి నష్టం జరిగిన ముందు చూపు లేని మున్సిపాలిటీ అధికారులు
- పూడిపోయి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న వాగులు
- ఉత్తమ్ పద్మావతినగర్ నుండి ఎర్రకుంట వరకు ఉన్న వాగులో పిచ్చి మొక్కలు తొలగించి పూడిక తీయాలని ప్రజల విజ్ఞప్తి
- వేసవిలోనూ భారీగా అకాల వర్షాలు వస్తే వరద పోయేది ఎలా
- ఆందోళన చెందుతున్న వాగుల పక్కన నివసించే గృహాల యజమానులు
- వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి కూడికలు తీయాలని కోరుతున్న ప్రజలు



హుజూర్‌నగర్ రోడ్డులో యాపిల్ ఆస్పటల్ పక్కన ఆనవాళ్లు లేని వాగు.



హుజూర్‌నగర్ రోడ్డులో బ్రిడ్జి వద్ద వాగు పూడిపోయిన దృశ్యం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోదశాబ్దాల కాలంగా ఉన్న వాగులు ఆక్ర మణకు గురైన విషయం తెలిసిందే. కోదాడకి ఎంతటి వరద వచ్చినప్పటికీ ఆ వాగుల గుండా చెరువులోకి వరద వెళ్లిపోయేది. దశాబ్దాల కాలంగా ఆ వాగులు 80 శాతం మేరకు ఆక్రమణకు గురయ్యాయి. ప్రస్తుతం కోదాడ పట్టణం రోజు రోజుకు దినాభివృద్ధి చెందుతూ ఉంది. చుట్టుప్రక్కల పల్లెల నుండి వచ్చి ప్రజలు కోదాడ చుట్టుపక్కల ప్రాంతాలలో నివాసాలు నిర్మించుకొని ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో కోదాడలో ఏమాత్రం వర్షం వచ్చినా కొద్దిపాటి వాగులు నిండిపోయి ఇళ్లలోకి నీళ్లు వస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. గత సంవత్సరం ఆగస్టులో వచ్చిన వరదలకు హుజూర్‌నగర్ రోడ్డులో వాగులో ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ టంతో పాటు భారీగా ఆస్తి నష్టం జరిగిన విషయం తెలిసిందే. ఈ వంతెనకు పై భాగంలో కింది భాగంలో అనేక వీధులలో వరదలకు గురై ఇళ్లలోకి నీరు ప్రవేశిం చి చాలా ఆస్తి నష్టం కూడా జరిగింది. మళ్లీ వరదలు వస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది. ఇప్పుడు ఆ వాగులు ఆనవాళ్లు కోల్పోయి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత వేసవి కాలంలోనూ అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నది. కావున అకాల వర్షాలు, వానాకాలం వర్షాలు రాకముందే మున్సిపల్ అధికారులు ఆనవాళ్లు కోల్పోయిన వాగులో పూడికలు తీసి, చెట్లు కొట్టించి సిద్ధంగా ఉంచాలని, వంతెన వద్ద ఉన్న వ్యర్థాలను తొలగించాలి అని, అంతేకాకుండా ఉత్తం పద్మావతి నగర్ నుండి ఎర్రగుంట వరకు వాగు వరకు పూడిక తీపించవలసిందిగా గతంలో ఆస్తి నష్టం జరిగిన జిల్లా యజమానులు, ప్రజలు కోరుతున్నారు.

సూర్య



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పార్టీ నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల భారీ రాళ్ళ వర్షానికి పల్లగుట్ట వద్దగల ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గర వరి ధాన్యం తడిసి ముద్దయి, కొట్టుకుపోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం ఉదయం గ్రామ బిఆర్ఎస్ నాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించి రైతులకు జరిగిన నష్టాన్ని తెలుసుకొని, తడిసి కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించనైనది. ఆరు నెలలు కష్టపడి పండించిన పంట నీటి కొరతతో సగం ఎండిపోగా, మిగిలిన వరి ధాన్యం వర్షం రూపంలో నష్టపో యామని రైతులు వాపోయారు. రైతులకు రైతుబంధు, రుణ మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అయ్యిందని అన్నా రు. రైతులకు సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం, పాలక వర్గం విఫలం చెందింది అని బిఆర్ఎస్ బృందం అభిప్రాయ పడింది. ఎలాంటి షరతులు, ఒప్పందాలు లేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, నాయకులు నాతి శ్రీనివాస్, పిట్టల స్వామి, కొలను యాదిరెడ్డి, పైల్ల రఘుమారెడ్డి, మంకాల భూపాల్, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, దండ వెంకటేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం



కురిసిన అకాల, భారీ రాళ్ళ వర్షానికి పల్లగుట్ట వద్దగల ధాన్యం కొనుగోలు కేంద్రం, పిట్టంపల్లి కొనుగోలు కేంద్రం దగ్గర వరి ధాన్యం తడిసి ముద్దయి కొట్టుకొని పోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు జరిగిన నష్టాన్ని తెలుసుకొని తడిసి కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు సరైన వసతులు కల్పించడంలో పాలకవర్గం విఫలమైనదని, రైతులకు తర్పాల్ ఇవ్వాలని ఎలాంటి షరతులు ఒప్పందాలు లేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కంటా ద్వారాపోయిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని మిల్లర్లను కోరడం జరిగింది త్వరగా దిగుమతి కాక రైతులు నష్టపోతున్నారని విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆరూరి శ్రీను, సర్పంటి మోహన్ రెడ్డి, దేశబోయిన నరసింహ, నాతి వెంకటరామయ్య, అరూరి సాంబయ్య, గోలి సాయికిరణ్, గడ్డం సర్సిరెడ్డి, పాపిరెడ్డి, కందటి యాదిరెడ్డి, దేశ బోయిన లింగస్వామి పాల్గొన్నారు.

# 25 వేల రూ. నగదు అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శనివారం రోజున గుర్రం పోడ్ మండలం, తేనెపల్లి, ముల్కలపల్లి పంచాయతీ పరిధిలో జిల్లా స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్న పోచంపల్లి యూత్. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25000 వేల రూపాయలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ద్వితీయ బహుమతి గెలుచుకున్న ముల్కలపల్లి యూత్‌కి ఎర్రమాద గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా, తృతీయ బహుమతి గెలుచుకున్న తేనెపల్లి యూత్‌కి గట్టుపల్లి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగింది. క్రికెట్ ఆటగాళ్ళకు పాపిరెడ్డి టీషర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. గత 12రోజులు క్రిందట ప్రారంభించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్న వారికి 25000/-ఇస్తానని ప్రకటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న అదేవిధంగా ఈరోజు ప్రథమ బహుమతి గెలుచుకున్న పోచంపల్లి యూత్‌కి 25000/- నగదు రూపంలో మరియు మెమొంటోను అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న పాండన్న మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా నూతనోత్సాహాన్ని కలుగజేస్తాయని, గెలుపోటములు సహజమని,ప్రతి ఒక్కరూ మంచి దృక్పథంతో, మంచి ఆలోచన సరళితో ముందుకు వెళ్ళాలని చెప్పడం జరిగింది. మున్ముందు గ్రామాల్లో వున్న యువత ప్రతి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. నా వంతు అవసరమైన మేరకు గ్రామాల అభివృద్ధికి సహాయపడతానని చెప్పడం జరిగింది. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పోచంపల్లి మాజీ యంపిటిసి సత్యనారాయణ, గుండెబోయిన సత్యనారాయణ, బొంగరాల నరేష్, పూల సైదులు బి.సి రాజ్యాధికార నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాద గిరి, షేక్ ముస్తాఫ, స్థానిక నాయకులు వడిత్య నాగరాజు, ఎర్రమాద ఉపేందర్ రెడ్డి, ఎర్రమాద గోవర్ధన్ రెడ్డి, గట్టుపల్లి రవీందర్ రెడ్డి, ఆర్.పాపిరెడ్డి, బొడ్డుపల్లి లింగస్వామి, పగిళ్ళ భాస్కర్, మండలి లింగయ్య, మర్రిపెద్ది పృథ్వీరాజ్ రెడ్డి, మారుపాక వెంకటయ్య స్వామి, బుసిరెడ్డి మట్టారెడ్డి, గజ్జల శివారెడ్డి, అనుముల కోటేష్, గజ్జల నాగార్జున రెడ్డి, పాశం శ్రీనివాస రెడ్డి, లింగస్వామి, పోలోజు రమేష్ చారి, గజ్జల వినోద్ రెడ్డి, అబ్దుల్ కరీం, తేనెపల్లి, ముల్కలపల్లి, పోచంపల్లి గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా మధు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగల మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామంలో, యూత్ కాంగ్రెస్ గ్రామ, అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులను, కార్యవర్గాన్ని, గ్రామ శాఖ అధ్యక్షులు బేతం రామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ యూత్ అధ్యక్షుడిగా నుకబత్తిని మధు, ఉపాధ్యక్షుడు గోవింద రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, కార్యదర్శిగా ఉదయ్ భాను రెడ్డి, మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అభినయ్, నియోజకవర్గ అధ్యక్షులు అజీమ్ భాయ్, ఆదేశాను సారం, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో యువజన కమిటీల ను నియమించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుకి శుభాకాంక్షలు

మునగాల, మేజర్‌న్యూస్ : కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడలో వారి నివాసంలో మునగాల మండలం కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసార్ల కోటయ్య, మండల లీడర్ ఉప్పల జానకిరెడ్డి,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు, సామాజిక కార్యకర్త గంధం సైదులు, మండల కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఓరుగంటి రవి, మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్ తదితర్లు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నగదు జమ

## - కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య



మునగాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మునగాల మండలం పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్మాణం పను లు చేపట్టిన లబ్ధిదారులకు బేసిమెంటు బిల్లు మొదటి విడత లక్ష రూపాయల వారి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో మండల కేంద్రానికి చెందిన దేవరం శ్రీనివాస్ రెడ్డి- నిర్మల దంపతుల రెండవ కుమారుడు ఆకాష్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఆశ్రమంలోని వృద్ధులకు, అనాథలకు శనివారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమకుమారుడి జ్ఞాపకార్థంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి వృద్ధుల ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆశ్రమంలోని వృద్ధులకు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జి.ఎస్.రెడ్డి సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ, జ్యోతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి గర్భిణి స్త్రీ పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలి

**- కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి**

**- కొంపల్లిలో వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్**

**- చిన్నపిల్లలకు అన్న ప్రసన్నం, అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం**

మునుగోడు, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందించే టాబ్లెట్స్‌ను, పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మ నివ్వాలని కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి గర్భిణీ స్త్రీలను కోరారు. శనివారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, ఐసీడీఎస్ సంయుక్తంలో పోషణా అభియాన్‌ను ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ పక్షం కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం హర్షణీయమన్నారు. అనంతరం సీడీపీవో లావణ్య కుమారి మాట్లాడుతూ వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమంలో చిన్నపిల్లలకు అన్న ప్రసన్నం, అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్ వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకొని పౌష్టికాహార లోపం లేకుండా ప్రతి బిడ్డ



ఆరోగ్యంగా పుట్టేవిధంగా చూడాలని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, హైస్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్ నారాయణ, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ గౌస్ బాబా, అంగన్‌వాడి సూపర్వైజర్లు మేడబోయిన శివేశ, నాగమణి, టీచర్ కళమ్మ, ఏఎన్ఎం యాదమ్మ, వివిధ గ్రామాల టీచర్లు, అయాలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు మరువలేనివి

**- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**- పలివెలలో కొండవీటి బచ్చిరెడ్డి, కొండవీటి జగన్మోహన్ రెడ్డి విగ్రహ విష్కరణ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధులు కొండవీటి బచ్చిరెడ్డి, కొండవీటి జగన్మోహన్ రెడ్డిల సేవలు మరువలేనివి అని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పలివేలలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములతో కలిసి వారి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరానికి స్ఫూర్తిదాయకులని వారి సేవలను కొనియాడారు. వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధులని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి జీవిత చరిత్ర పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన కోసం కాకుండా పరుల కోసం జీవిస్తే చరిత్రలో నిలుస్తామనే దానికి గురునాథ్ రెడ్డి, బచ్చిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నరసింహారెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీర్ల పోరం అధ్యక్షులు మేరేడి శ్యాం ప్రసాద్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు కొండవీటి సునీల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వరాజ్యం, మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, చెరుకుపల్లి వెంకన్న, చెరుకు సుధాకర్, చెరుకు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థలో మంచి పోషణ, పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యం

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉత్తమ్**


కోదాడ, మేజర్‌న్యూస్ : పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు మండలంలో కోదాడ, హుజూర్‌నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో సరైన పోషణ, పోషణ పై అవగాహన, పరిసరాల పరిశుభ్రతలు అనేవి ఎంతో ప్రాముఖ్యమైన అంశాలుగా ఉంటాయని, కుటుంబ వ్యవస్థలో ఇంటి యజమానిగా ఉన్నవారు ఇంట్లోని ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింత, పిల్లల పట్ల, వారి పోషణ, ఆరోగ్య పరిస్థితుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసిఎస్ అధికారులు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రాలను తప్పకుండా వినియోగించాలని, వాటితో పాటు మంచి ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని, అలాగే ఆరు సంవత్సరాల లోపు అందరికీ ప్రతినెల బరువులు ఎత్తులు అంగన్వాడి కేంద్రంలో తూచించి వారి యొక్క పోషణస్థితిని తెలుసుకోవాలని సూచించారు. లోప పోషణతో ఉన్న పిల్లలను తప్పకుండా ప్రాథమిక ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లాలోని సిడిపిఓలు, సూపర్వైజర్లు, చిలుకూరు మండల అధికారులు, జిల్లా పోషణ అభియాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- తొగరు రమేష్**

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలో నేడు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు హాజరు కావలసిందిగా మునగాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్ ఒక కార్యక్రమంలో తెలిపారు, సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం నాయకులు హాజరుకావాల్సిం దిగా కోరారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నారని తెలిపారు. పత్రికా విలేకరులందరూ తప్పనిసరిగా హాజరు కాగలరని అన్నారు.



# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా అందించే త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాగు నీటి సరఫరాలో సమస్య లేకుండా వచ్చే 45 రోజుల పాటు ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా నిర్వహణకు నియోజకవర్గానికి కోటి రూ.లు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుముల (హాలియ) తహసీల్దార్ కార్యాలయం నుండి హాజరుకాగా, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జ్ అధికారి హరీష్ హాజరయ్యారు.

# ప్రతి గర్భిణి స్త్రీ అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మీర్యాల నాగమణి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి గర్భిణి స్త్రీ అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనీ ఐసిడిఎస్ సూపర్వైజర్ మీర్యాల నాగమణి కోరారు. శనివారం మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గూడపూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్నం,గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణి స్త్రీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.గుడ్లు,పాలు,ఆకు కూరలు, చిరు ధాన్యాలు, రాగులు, సజ్జలు, బెల్లం, మొలకలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కట్ట కవిత, ఏం.రమాదేవి, ఆశా వర్కర్ ఏ.కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

- కంపుకొడుతున్న "గుండ్లోరిగూడెం" డ్రైనేజీలు అనే కథనం పై స్పందించిన మండల పంచాయతీ అధికారులు

- డ్రైనేజీలో నిలిచిపోయిన మురుగు నీరును కాలువ ద్వారా బయటకు పంపిన సిబ్బంది

- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీలో డ్రైనేజీలలోనీ మురుగు నీరు బయటకు వెళ్ళక డ్రైనేజీలో నిలిచి కంపు కొడుతున్నాయని గ్రామస్తులు ఆరోపంచారు. డ్రైనేజీలోని మురుగు నీరు బయటకు వెళ్లకపోవడంతో దోమలతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయంపై శుక్రవారం సూర్య దినపత్రికలో కంపు కొడుతున్న గుండ్లోరీ గూడెం డ్రైనేజీలు అనే కథనాన్ని ప్రచురించింది. వెంటనే స్పందించిన మండల పంచాయతీ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు.అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శనివారం గ్రామ పంచాయతీ సిబ్బంది చేత డ్రైనేజీలోనీ నిలిచిన మురుగు నీరుని కాల్వ ద్వారా బయటికి పంపించారు. ముందు భవిష్యత్తులో ఎక్కడ కూడా డ్రైనేజీలో మురుగు నీరు నిలవకుండా సులువుగా బయటకు వెళ్ళడానికి డోజర్ సహాయంతో కాల్వ తీయించి మెయిన్ డ్రైనేజీలో కలిపారు. దీంతో గ్రామస్తులు, యువకులు, మహిళలు, దోమల బెడద నుంచి మమ్ములను కాపాడారని హర్షం వ్యక్తం చేస్తూ మండల పంచాయతీ అధికారులకు, సూర్య దినపత్రికకు, మునుగోడు సూర్య ప్రతినిధికి, పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వర్ణగిరిలో ఘనంగా గోపృష్ట దర్శనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహిం చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమా నంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతో త్సవ సేవను శోభాయమానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6.00 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ రామ చంద్రులవారికి హను మంత వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపి కృష్ణ దంపతులు కుటుంబం సమేతంగా పాల్గొన్నారు. జై శ్రీ రామ్ నినాదలతో స్వర్ణగిరి మార్మోగి పోయింది. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమా నంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనా నందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని, మూటకొండూరు మండలంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కల్లూరి రామ్ సుందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్‌లో ఏప్రిల్ 27న నిర్వహించే భారీ బహిరంగ (రజతోత్సవ) సభకు సంబంధించి మూటకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మండల నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మండల అధ్యక్షులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు పాల్గోన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా ఉమ్మడి నల్గొండ

# జిల్లా అప్రైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూరెళ్ళ విజయ్‌కుమార్





జిల్లా అధ్యక్షులు
కూరెళ్ళ విజయ్‌కుమార్

నల్గొండ, మేజర్‌న్యూస్ : ఆల్ బ్యాంక్స్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఉమ్మడి నల్గొండ జిల్లా అప్రైజర్స్ అసోసియేషన్ ఎన్నికలు కీతవారిగూడెం శ్రీ సాయి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించుకోవడం జరిగింది. దీనికిగాను ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యాంక్ ఆఫ్ బరోడా అప్రైజర్స్ పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికల నిర్వహించుకున్నారు. ముఖ్య సలహాదారుడిగా సొల్లేటి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ప్రెసిడెంట్‌గా కూరెళ్ళ విజయ్ కుమార్, సెక్రెటరీ దాసోజు నరసింహాచారి, ఉపాధ్యక్షులు ముత్తినేని కిరణ్, పాలవరపు శ్రీనివాస్, కోశాధికారిగా తాడూరి వేణు, సహాయ కార్యదర్శిలు జిల్లెపల్లి సురేందర్, ఉరిమిల్ల నరేష్, కార్యవర్గ సభ్యులుగ బి.సతీష్ విశ్వనాథుల మహేష్, కేసారపు సతీష్ కుమార్, తుడిమిళ్ళ యశ్వంత్, బి.చంద్రశేఖర్, కే.రమేష్, ఎస్.సందీప్, బి.విజయ చారి, పి.శ్రీనివాసరావు ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక కాబడిన ప్రతి ఒక్కరు తమకు అప్పజెప్పిన విధి విధానాలను పాటిస్తూ అసోసియేషన్ తరపున తమ తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, బ్యాంకుకు, కస్టమర్లకు పూర్తి సహాయ సహకారాల అందిస్తూ ఎవరికి ఏ ఇబ్బందులు రాకుండా కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఎన్నిక కాబడిన వారినకి రాష్ట్ర ఆల్ బ్యాంక్స్ యూనియన్ కార్యవర్గం అభినందనలు తెలియజేశారు.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణంతో పాటు, సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభా తంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రను సారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారికి ఆరగింపు నివేదన తదుపరి ద్వారబంధన.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఏపూరు, ఎలికట్టే గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు గ్రామములోని ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు పంపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్, ఉపాధ్యాయులు రవి, పి.వెంకన్న, రామ్మోహన్, డి.వెంకన్న, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ప్రొఫెసర్



జయశంకర్ బడిబాట కార్యక్రమం హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఇంటికి వెళ్లి, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు, ప్రైవేట్ పాఠశాలలు వద్దు, అనే నినాదంతో మన స్కూల్‌ని మనం కాపాడుకుందాం. అనే నినాదంతో విద్యార్థులతో ర్యాలీతో ఇంటి ఇంటికి తిరిగి విద్యార్థులని స్కూలుకి పంపించే విధంగా బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అన్నపూర్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వ్యాయామ టీచర్లు, స్కూల్ చైర్మన్ ధనలక్ష్మి, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నంది గామ సైదులు, మాజీ ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, వి.బి.కె వట్టెపు చిన్న సైదులు, షేక్ అత్తర్ పాషా విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతుల పనులను పరిశీలించిన బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి చౌరస్తా నుండి గాంధీ బొమ్మ వరకు ఇటు వంగపల్లి వైపు రోడ్డు మరమ్మతుల పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. పలు చోట్ల రోడ్డు వెడల్పు చేయాలని అలా చేయడం ద్వారా రాజపేట, వంగపల్లి, టౌన్‌లోకి వెళ్ళేందుకు సులువుగా ఉంటాయని సూచించారు.



# గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి : మాజీ ఎమ్మెల్యే





వలిగొండ, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు భారీగా జన సమీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామం నుండి దండుగా కదలి రావాలని కోరారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పండుగలా జరుపుకోవాలని ఏడాది పాటు సంబరాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వాడలో గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని రాబోవు రోజుల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలంతా ఆ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు మాజీ ఎంపిటిసి పలుసం రమేష్ మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శారీ పిఎసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆఫ్రోజ్ యూత్ అధ్యక్షులు పలుసం రాజు బిసి సెల్ మండల అధ్యక్షులు అయిటిపాముల ప్రభాకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి శాంతి కుమార్ నాయకులు కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఆకుల వెంకన్న, ఆవుల నర్సింహా, మద్దెల సందీప్, కోడితాల నాగరాజు, మగ్రి వెంకటేశం, కల్యారి రాములు,ఢిల్లీ మల్లారెడ్డి, సోమనబోయిన సతీష్, రమేష్, చెవ్వ వెంకటేశం, పోలెపాక సత్యనారాయణ, కాసుల పెద్దులు, పిట్టల విజయలక్ష్మి, మొగిలిపాక రమేష్, నల్లబోలు నర్సింహా, యాదగిరి, చెవ్వ వెంకటేశం, భీమనబోయిన భిక్షపతి, మల్లారెడ్డి, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

## – కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి అవగాహన సదస్సులు గ్రామాలలో చేపడుతున్నందున, ఈ నెల 21వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



వలిగొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన గంగాధరి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా శనివారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్న వలిగొండలో రేణుక దేవి హాస్ప టల్లో చికిత్స పొందుతున్న గంగదారి శ్రీనివాస్‌ను పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయనకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేస్తున్న ఏజేఆర్ సేవల పట్ల పలు వురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


# జయ కనెక్షన్‌హాల్ ప్రారంభం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జయ కన్వెక్షన్ హాల్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరక్టర్ పున్నం బాలరాజు మాట్లాడుతూ పరిసర ప్రాంత ప్రజలు నిశ్చితార్థాలకు,వివాహాలకు విందులకు ఏసి కన్వెన్షన్ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ ఖలీల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత

# ప్రతి ఒక్క భారతదేశ పౌరుని బాధ్యత

## – పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భద్రాచలం నియోజకవర్గంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంమిధన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి భద్రాచలం నియోజవర్గ ఇన్చార్జి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే పోడియం వీరయ్య నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను ఇంటింటా తీసుకపోవాలని నిర్ణయించుకోవడం జరిగింది. మహాత్మ గాంధీజీ 1925లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి నేటికీ 100 సంవత్సరలు పూర్తి అవుతున్న సందర్భంగా అలాగే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతోనే ఈ దేశానికి స్వతంత్రం గాని లిఖితపూర్వ రాజ్యాంగం అమల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి దక్కుతదని ఉద్దేశంతో నేడు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిదన్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లను ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో మండల కేంద్రంలో గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి పేద మధ్యతరగతి ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగిస్తూ అనాలోచిత విధానంతో అనేకమైన ఇబ్బందులు గురిచేసిన బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్పాలని ప్రభుత్వపరంగా నిరు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ నాయకత్వం ముందుండాలని కోరడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి విజ్ఞాపన పత్రం

### - ఆడెపు నాగార్జునమాదిగ




హాలియా, మేజర్‌న్యూస్ : శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి విజ్ఞాపన పత్రం అందించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆడెపు నాగార్జున మాదిగ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం బొక్క ముంతలపాడు గ్రామానికి చెందిన దళిత మహిళ ధర్మారపు మల్లేశ్వరి ఆత్మహత్య సంఘటన, జరిగి 5 రోజులు పూర్తి అయినప్పటికీ మల్లేశ్వరిని ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి గత ఆరు సంవత్సరాలుగా తనను శారీరకంగా వాడుకొని, పెళ్లి విషయంలో తన కుటుంబ సభ్యులు తన కుల పెద్దల సహకారంతో తక్కువ కులం అనే కారణంతో వేరే అమ్మాయిని పెళ్లి చేసుకొని ఆత్మహత్యకు కారణమయ్యారు, కారణమైన వారందరిపై చర్య తీసుకోకుండా, కనీసం ఫిర్యాదు దారు యొక్క కనీస స్టేట్మెంట్ తీసుకోకుండా సదరు ఎల్బీనగర్ ఏసిపి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సందర్భం ఈ మహిళ విషయంలో స్పష్టంగా కనపడుతుంది. అదేవిధంగా సంబంధిత జిల్లా కలెక్టర్ కానీ,, సంబంధిత ఆర్డిఓ కానీ, ఎమ్మార్వో కానీ,, ఆ కుటుంబాన్ని సందర్శించిన సందర్భం లేదు, అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జై వీర్‌రెడ్డి కానీ, ఎంపీ రఘువీరా రెడ్డి కానీ, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి కానీ, బాధిత కుటుంబాన్ని సందర్శించిన సందర్భం లేదు, వీరికి తీరిక లేఖనా లేదంటే దళిత మహిళ అనే ఒక నిర్లక్ష్య వైఖరి అనుకోవాలా ? దోషి తమ సామాజిక వర్గం వారు కాబట్టి సహకరించకపోగా పరామర్శ కూడా లేదు, దళితులకు రక్షణ కవచమైనటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ చట్టానికి,, "తూట్లు పొడిచి తుంగలో తొక్కిన" చందంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం బాదిత మహిళ కుటుంబానికి తక్షణ సహాయంగా అందించాల్సిన ఎక్స్ గ్రేషియాని సంబంధిత అధికారులు ఎందుకు అందించడానికి ఆ గ్రామ సందర్శన చేయ లేక పోయారు, ఈ విషయంపై దళిత ప్రజా సంఘాల నాయకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది, దళిత మహిళ మల్లేశ్వరిని ప్రేమ పేరుతో వంచించిన దుర్మార్గుడు జాన్ రెడ్డి, మల్లీశ్వరిని హైదరాబాద్ నుండి పిలిపించి ఫోన్ ద్వారా ప్రత్యేక్షంగా కలిసి అవమానకరంగ, మానసిక శోభకు గురి అయ్యే విధంగా కులాన్ని తక్కువచేసి, రెడ్డి కులస్తులు నీతో కాపురం ఎలా చేస్తారు అనుకున్నావు అని మానసికంగ మల్లీశ్వరితో మాట్లాడిన తీరు ఆత్మ హత్యకు దారి తీసిన తన ఫోన్ లో చూపిన, చావుకు ముందు పది రోజులుగా మాట్లాడిన మల్లీశ్వరి తన ఫోన్‌లో చూపించిన 14 మంది పేర్లు కలిగిన ఆ గ్రామ అగ్రకులస్తుల వారందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాల్సిన వారు నిర్లక్ష్యంగా ఎందుకు వివరిస్తున్నారు. అనే దానిపై దళిత ప్రజాసంఘాలు ఉద్యమించాల్సిన తక్షణ అవసరతను గుర్తేరిగిన విషయం సమంజసం, అగ్రకుల పెత్తనం రాజకీయ పలుకుబడి ప్రభుత్వ యంత్రాంగం పై ఉన్నదనే సత్యాన్ని వారికి వారే నిరూపించుకున్నారని తక్షణమే ఎల్బీనగర్ ఏసీబీ అదేవిధంగా హైదరాబాద్ సిపి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో న్యాయం జరిగే వరకూ మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాది నాయకత్వంలో ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు,దళిత సామాజిక వర్గపు ఓట్లు వేయించుకున్న,,, గడప గడప గల్లి గల్లి తిరిగి గదమ పట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే ఎంపీ మంత్రులు ఏమయ్యారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హాలియా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ,,, మల్లేపల్లి నరేందర్ మాదిగ, తరి పెద్ద నాగయ్య మాదిగ, ఊరే వెంకటయ్య మాదిగ, బూడిద విజయ్ మాదిగ, పులిమామిడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన రేపాక ఈదయ్యకు (రూ.43500) పిట్టల సత్తయ్యలకు (రూ. 32000) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, యాదవ సంఘం అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమతం జగదీశ్ రెడ్డి అందజేశారు.

# రైతులను ఆదుకుంటాం

### - అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### - పిడుగుపాటుతో మృతి చెందిన పశువులు, గొర్రెలు, మేకల పరిశీలన





రాజపేట, మేజర్‌న్యూస్ : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భరోసా ఇచ్చారు. అకాల వర్షం వల్ల రాజపేట మండలం రేణిగుంట,చల్లూరు గ్రామాల్లో పాడి పశువులు, గొర్రెలు, మేకలు చనిపోవడంతో విషయం తెలిసిన వెంటనే శనివారం సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఓదార్చారు. బాధిత రైతులకు బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఒక్కొక్కరికి రూ.10 వేలు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షం వల్ల రేణికుంటా చల్లురు గ్రామంలో పిడుగు పాటుకు గురై పాడి పశువులు, గొర్రెలు, మేకలు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి చనిపోయిన వాటి వివరాలు, పంచనామ నిర్వహించి రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందించాలని తెలపడంజరిగిదన్నారు. అదేవిధంగా నష్టపోయిన వరి పంటలు, మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడటం జరిగిందన్నారు. రాజపేట మండలంలో మల్లయి చెరువు కాలువ పనులకు, తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలు డబ్బులు వచ్చే విధంగా ఈప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ ప్రజాప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు. రాజపేట మండలం బేగంపేట రేణిగుంట గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే రెవిన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామని, ఎక్కడ కూడా ఆక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. మన ఇసుకను మనం కాపాడుకోవాలని ఇంటి అవసరాలకు సంబంధించి ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెంటయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : రైతులు భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు శ్రీనివాస్‌రావు శనివారం తెలిపారు. మండలకేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న సోమవారం రోజున భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు హాజరు కానున్నారని తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

మునగాల, మేజర్‌న్యూస్ : నేడు ఆదివారం ముకుందాపురం, రేపాల ఏజీయల్, తాడువాయి, వెంకటాపురం, మాధవరం, ఎస్‌ఎస్‌ఎంపేట, ఫీడర్ ట్రీ కటింగ్ ప్రోగ్రాం ఉన్నందున వలన విలేజ్ మరియు అగ్రికల్చర్ పరిధిలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడును. కావున ప్రజలందరూ సహకరించగలరు అని ఏఈ వికాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేటి నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు

### - మండల విద్యాధికారి సలీం షరీఫ్



కోదాడ, మేజర్‌న్యూస్ : నేటి నుండి కోదాడ పట్టణంలోనీ ఏర్పాటు చేసిన పలు సెంటర్లలో ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. పరీక్షా సెంటర్లో నిర్వహిలతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి నిర్వహించనున్నట్లు సలీం షరీఫ్ తెలిపారు. పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, బాలుర ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డి పాఠశాలల్లో ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండున్నర నుండి 5:30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షలు నేటి నుండి 26వ తారీకు వరకు జరగనున్నాయన్నరు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డును కచ్చితంగా తీసుకు రావాలని, లేనిఎడల పరీక్షలకు అనుమతించరని తెలియజేశారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరిడెంట్ జి.రాజు, డిపార్ట్మెంటల్ అధికారి మార్కండేయ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చేతగాని ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ చూడలేదు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శనివారం పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపల్ లో ప్రతి ఒక్క ప్రభుత్వ ఆఫీసులో ఇన్చార్జిల పాలన నడుస్తుంది. స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ లేక దాదాపు 15 రోజులు కావస్తుంది. పాత సిఐ రావడం లేదు కొత్త సిఐ నియామకం కావడం లేదు. ఒక పోలీస్ స్టేషన్కు ఒక సీఐని నియమించలేని స్థితిలో అసమర్ధ ప్రభుత్వం ఉంది. దాంతోపాటు పట్టణంలో సబ్ రిజిస్టర్ ఆఫీసులో, ఎమ్మార్వో ఆఫీస్‌లో ఇన్చార్జిలే పాలన కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే దమ్ము లేక స్పెషలాఫీసర్ పాలన కొనసాగుతుంది. ఇంత చేతగాని ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ చూడలేదని విమర్శించారు. మరి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పాలన చేస్తారా లేక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలన చేస్తారా పోలీసు స్టేషన్‌కి వచ్చేటువంటి బాధితులు తమ బాధను ఎవరికి చెప్పుకోవాలి. ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి చెప్పులు అరుగుతున్నాయ్ తప్పితే పనులు కావడం లేదు శాంతిభద్రతులు చూసుకునే పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కూడా ఇలా నిర్లక్ష్యం చేయడం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనానికి దానికి నిదర్శనం ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పోలీస్ స్టేషన్‌లో కొత్త సిఐని నియమించి వివిధ ప్రభుత్వ ఆఫీసుల్లో శాశ్వతాధికారులను నియమించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, స్టేట్ సెల్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శీను, పట్టణ ఉపాధ్యక్షులు బండారపు మల్లేష్ గౌడ్, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మందోజి నరేష్, పార్టీ సీనియర్ నాయకులు నల్ల వెంకటరెడ్డి, బెలిడ్ అశోక్, రంగసత్యం, జవహర్, చిత్తర్లకృష్ణ, ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ట్రిపుల్ విన్ ప్రాజెక్టు కింద జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం

## అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎంపిక కొరకు కావలసిన ప్రమాణాలు తెలంగాణలోని గుర్తింపు పొందిన కాలేజీల నుంచి జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్ వయసు : 21-38 ఏళ్లు. ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో జీఎన్‌ఎం అభ్యర్థులకు కనీసం 3 ఏళ్ల ప్రొఫెషనల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ ఉండాలి. వృద్ధుల సంరక్షణ/పాలియేటివ్ కేర్ (ఉదా. హోమ్ కేర్/నర్సింగ్ హోమ్)లో నర్సింగ్ అనుభవం, షిఫ్టుల్లో పనిచేయడం/ ఇన్-పేషెంట్ అనుభవంగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇంటెన్సివ్ కేర్ లేదా ఇంటర్మీడియట్ కేర్ యూనిట్/ జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్/ కార్డియాలజీ/ వార్డు/ జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు/ నియోనాటాలజీ/ న్యూరాలజీ/ ఆర్థోపెడిక్స్/ ఓటీ/ సైకియాట్రీ వంటి విభాగాల్లో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలి. గత 6 నెలల్లో పొందిన బీ1 సర్టిఫికేట్ కలిగిన జర్మన్ లాంగ్వేజ్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. మరిన్ని వివరాలకు ఆసక్తిగల అభ్యర్థులు 9440051581/9440048500/9440052081 సంప్రదించాలని లేదా తమ రెజ్యూమెను 25 ఏప్రిల్ 2025లోగా germanytriplewin2025@gmail.comకు ఈమెయిల్ చేయాలని సూచించారు. అదనపు సమాచారం కొరకు, దయచేసి www.tomcom.telangana.gov.in సందర్శించండి.

## నవీన్ గౌడ్‌ని అభిమానించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ వేములకొండ మత్స్యగిరి లక్ష్మీనరసింహ దేవస్థానం గుట్ట నుండి యాదాద్రి లక్ష్మీ నరసింహ పాదాల వరకు మూడు రోజుల పాదయాత్రలో మండుటెండను సైతం లెక్కచేయకుండు ముందుండి పాదయాత్ర చేసినందుకు నవీన్ గౌడ్‌ని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మాజీ ఐటీ మంత్రి ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు రాబోయే రోజులలో పార్టీని ముందుకు తీసుకువెళ్లడంలో నవీన్ గౌడ్ ముందుండాలని యువతకు విద్యార్థులకు అందుబాటులో ఉండి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డిని కలసిన ఏఎంసి చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః యాదిద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డిని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనరెడ్డి, డైరక్టర్లు పబ్బు శ్రీకాంత్‌గౌడ్, గౌస్‌ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్,కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల వెంకటేష్ పాల్గొన్నారు.



## గేట్ కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కాలేజ్ బీటెక్ విద్యార్థిని శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పరిధిలోని పంగడపల్లికి చెందిన బీటెక్ విద్యార్థిని కృష్ణవేణి చిలుకూరులోని గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతోంది. ఈ నేపథ్యంలోనే శనివారం తెల్లవారుజామున కృష్ణవేణి కళాశాలలో భవనం పైకి ఎక్కి అక్కడి నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. తీవ్ర గాయాలతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఉగాదికి ఇంటికి వెళ్లి కృష్ణవేణి శుక్రవారం సాయంత్రం కళాశాలకు వచ్చింది. తల్లితో కలిసి రాత్రి హాస్టల్లోనే గడిపింది. అనంతరం తెల్లవారుజామున తల్లి రూమ్‌లో ఉండగానే భవనం పైకి ఎక్కి అక్కడి నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కళాశాల యజమాన్యం సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానస్పద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది అని ఎస్ఐ రాంబాబు తెలిపారు.

## పెదకాపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని పెదకాపర్తి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం చిట్యాల తహసిల్దార్ కృష్ణనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీల సంఖ్యను పెంచి త్వరలో వడ్ల కొనుగోలు పూర్తి చేస్తామని అన్నారు వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, రైతులు ఏర్పుల రాకేష్ ఆవనగంటి తిరుమలేష్, కుర్రె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణ పరిధిలోని గోవిందాపురంలో అంబేద్కర్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా శనివారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొత్తం 22 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో మొదటి బహుమతి బాలబోయిన వినోద్, పాలడుగు రాజు సాధించగా ద్వితీయ బహుమతి బండి భాస్కర్, బాపనపల్లి వేణులు గెలుపొందారు. విజేతలకు బహుమతులను ఎస్ఐ చిలకబత్తిని ధనుంజయ్ అందచేశారు. కార్యక్రమంలో షటిల్ క్రీడాకారులు పాలడుగు ధనుంజయ్,కోల నాగేశ్వరరావు, సామరాజు, గొర్రె వీరబాబు,బొప్పని రాజు,అసోదు శ్రీనివాసు, కందుల వెంకటేశ్వర్లు, పాలడుగు రాకేష్, మధు, గౌతమ్,జెట్టి ప్రసాద్,జయరాజు పాల్గొన్నారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఎంసి చైర్‌పర్సన్ రాధిక

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నియమితులైనటువంటి దేశ్‌ముఖ్ రాధిక అరుణ్‌కుమార్ శనివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో గల శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఆమె స్వామివారికి ప్రత్యేకంగా మన్యసూక్తం మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి పులిహోర, దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్ధప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు విజయవంతం చేయాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మేడే వేడుకలు విజయవంతం చేయాలని ఐఎన్‌టియూసి నియోజక వర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని అడ్డకూలీల సెంటర్ నందు ఐఎన్‌టియూసి అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నన్నెపంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురవయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహానీయులను స్మరించే రోజునే మేడే అన్నారు. కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ఇంజమూరి మల్లయ్య, కోశాధికారి సందీప్,ప్రధాన కార్యదర్శి కుర్రి వెంకన్న, అమరారపు శ్రీరాములు, మహేష్, వెంకటేష్, వేణు, జ్ఞానేష్‌బాబు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన పిఏసిఎస్ చైర్మన్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పిఏసిఎస్ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో చేసిన డి.నాగారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు. ఆకాల వర్షాలు వస్తున్నందున ధాన్యపు రాశులపై టార్పాలిన్లు కప్పుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రమేష్, ఇంచార్జి అనిల్, రైతులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించి వివిధ బహుమతులు గెలుపొందారని ప్రిన్సిపల్ దేవరశెట్టి నారాయణ శనివారం తెలిపారు. పాఠశాలలో నాల్గవ తరగతికి చెందిన సిహెచ్ భవిత మొదటి బహుమతి,ద్వితీయ బహుమతి జాన్‌పాల్, తృతీయ బహుమతి లాస్య,చతుర్ద బహుమతి సంతోష్‌కుమార్, పంచమ బహుమతి గ్రీష్మలకు బహుమతులను,మరికొంత మంది విద్యార్థులకు మెడల్ సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ అందచేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డిజిఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్ నాగేశ్వరావు, హైస్కూల్ డీన్ విజయకృష్ణ, నరేష్‌చారి, నళిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో కళ్యాణ మండపం ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలుగుదేశం సభ్యత్వ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ పాల్గొని ఆయన చేతుల మీదుగా సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏదైనా ప్రమాదవశాత్తు సభ్యత్వం తీసుకున్న కార్యకర్త మరణిస్తే ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించిందని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా నిలవబో తుందని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ నేనని తెలంగాణ రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా నిలిపి హైదరాబాద్‌ను సాఫ్ట్‌వేర్ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు దేనని నాడు అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అర్హత గల వారికి పక్కా గృహాలు సబ్సిడీలో జనతా వస్త్రాలు అందించి పేదలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బారి లక్ష్మయ్య చెర్వుపల్లి శ్రీను వీరబోయిన వీరాస్వామి చెర్వుపల్లి లింగయ్య అల్లి చిన్న రామయ్య షేక్ అజీజ్ మియా వీరబోయిన శ్రీను, నారయ్య, కారంగుల పుల్లయ్య, వీరబాబు వినోద్, నాగేశ్వరావు, వెంకన్న, పాపయ్య, నాగుల్, హుస్సేన్, నాగుల్ మీరా, పూర్ణయ్య, చిన్న, వీరాస్వామి పాల్గొన్నారు.

# గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని మునుగోడు మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి హైద రాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నెల 27 బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు గురించి చర్చించారు. మునుగోడు నుంచి నాయ కులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోలగొని సైదులు గౌడ్, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, పలివెల తాజా మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు, ఏలగల గూడెం తాజా మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్, గురుజ సునీల్ గౌడ్, ధోటి సాయి, నాగరాజు, చందు, మారగోని ఉదయ్ కుమార్ గౌడ్‌లు ఉన్నారు.

# దాతలు వెండి కలశాలు బహుకరణ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం శనివారం బిరదవోలు వరశ్రీ మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ వాస్తవ్యులు వారు సుమారు 7 కిలోల వెండి గల 11 వెండి కలశాలు, ఒక ఏక హారతి, ఒక ధూప హారతి, డా॥ బివిఎస్ రాంప్రసాద్ హైదరాబాద్ వాస్తవ్యులు వారు సుమారు 1 కిలో వెండి గల 2 వెండి కలశాలు ఆలయమునకు కార్యనిర్వహణాధికారి భాస్కర రావుకి అందజేసినారు.



# 28న నల్గొండలో పూలే అంబేద్కర్ జన జాతర సభజయప్రదం చేయాలి

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



నల్గొండ, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 28న సాయం త్రం 4గంటలకు నల్గొండ లోని పెద్ద గడియారం సెంటర్‌లో జరుగు పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, చొల్లేటి ప్రభాకర్, దుడుకు లక్ష్మినారా యణ, బర్రె సుదర్శన్, కత్తుల షణ్ముఖ పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం సెంటర్‌లో సామాజిక ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు పాల్గొని పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవ మానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధా నాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో ముంచుతుందనివారు విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు. దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జ న్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగిం చాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణ లో బకరం శ్రీనివాస్, పందులసైదులు, కత్తుల జగన్, వడ్డే బోయిన సైదులు, గాదె లింగస్వామి, మానుపటి బిక్షమయ్య, రాయల సీతారాములు, ఐతాగొని జనార్ధన్ గౌడ్, కర్నాటి యాదగిరి, వంటే పాక యాదగిరి, పాలడుగు ప్రభావతి, కొండా అనురాధ, బొల్లు రవీందర్, సత్తయ్య పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

## - ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి





హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం- 2025) పై అవగాహన సదస్సులలో భాగంగా శని వారం నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల (హలియా) మండల కేంద్రం సమీపంలోని కొత్తపల్లి రైతు వేదికలో భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మ కంగా తీసుకువచ్చిందని అన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటిది భూ భారతి ద్వారా ఆ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం దొరుకు తుందన్నారు. ఎంతో మంది మేధావులు సంవత్సర కాలం పాటు ఆలోచించి, చర్చించి భూ భారతి చట్టం తీసుకువ చ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, భూ భారతి చట్టంతో పాటు, కులగణన, సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటి సక్రమ ఆమలుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను చర్చించి పరిష్క రించేందుకు తామెల్లప్పుడు ముందుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం లేని ఎన్నో సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం దొరుకుతుం దన్నారు. ధరణిలోని అప్పీల్ పద్దతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని, రికార్డులు సవరించే అవకాశం, ఆర్‌డిఓ పట్టా ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రికార్డులను సరి చేసే అవకాశం సైతం భూ భారతిలో ఉందని, రిజిస్ట్రేషన్ సందర్భంగా రైతు మ్యాపులు తయారుచేసి ఇచ్చినట్లయితే వాటిని సైతం స్వీకరించడం జరు గుతుందన్నారు. ఎన్నో బహుళ ప్రయోజనాలు ఉన్న ఈ చట్టం పోర్టల్ జూన్ 2 నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుం దన్నారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడు తూ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు ధరణి స్థానంలో భూ భారతిని తీసుకురా వడం జరిగిందని, పేద ప్రజల సంక్షేమానికి 6 గ్యారంటీలును అమలు చేస్తున్నామని, ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుం దని, ధరణిలో పరిష్కారం దొరకని సమస్యలకు భూ భారతిలో దొరుకుతుందని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, హాలియా తహసిల్దార్ రఘులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంపీడీవో సుజాత, ఆర్ఐ నవీన్ మిత్ర, ఏపిఎం కళావతి, సీసీలు మద్దెల సైదులు, చారి తదితరులు పాల్గొన్నారు.